దూరవిద్య ఎంసీఏ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 11: ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రమైన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సీడీఈ) ద్వారా అందించే ఎంసీఏ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఏ మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్ పరీక్షలను ఈ నెల 20 నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 11: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

లా కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 11: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ లా కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఎల్ఎం, మూడేళ్ల ఎల్ఎల్బీ, మూడేళ్ల ఎల్ఎల్బీ ఆనర్స్, ఐదేళ్ల బీఏ ఎల్ఎల్బీ, ఐదేళ్ల బీబీఏ ఎల్ఎల్బీ, ఐదేళ్ల బీకామ్ ఎల్ఎల్బీ, తదితర కోర్సుల రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును ఈ నెల 24 లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుంతో 28 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరా లకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 11: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామి నేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ (సీబీసీఎస్) మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలతోపాటు దూరవిద్య ద్వారా అందించే పీజీడీసీఏ రెండో సెమిస్టర్ మెయిన్, మొదటి, రెండో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడువారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. పీజీడీసీఏ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈనెల 18లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 20 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 18 లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బీఈడీ ఫలితాలపై రివాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి ఈ నెల 19 వరకు, రూ.200 అపరాధ రుసుముతో 20 వరకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఈ నెల 26 వరకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడా

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 11: శేరిలింగంపల్లి ప్రాజెక్ట్ మైలార్‌దేవ్‌పల్లి సెక్టార్ బాబుల్‌రెడ్డినగర్ అంగన్‌వాడీ-2లో బుధవారం పోషన్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు.

గణనాథుడికి ప్రత్యేక పూజలు.. అన్నదానాలు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 8: వినాయక చవితి వేడుకలను సికింద్రాబాద్‌లో భక్తులు వైభ వంగా జరుపుకుంటున్నారు. సికింద్రాబాద్ పరిధిలోని సీతాఫల్‌మండి, అడ్డగుట్ట, మెట్టుగూడ, తార్నాక, బౌద్ధనగర్, తదితర డివిజన్‌లలో వివిధ రకాల గణనాథులు కొలువు తీరి భక్తులు, నిర్వాహకుల నుంచి పూజలు అందుకుంటున్నారు. ఎక్కడ చూసినా వినాయక భక్తి పాటలు మారుమోగుతున్నాయి. వివిధ రకాల ఆలంకరణలతో మండపాలలో వెలసిన గణనాథులు భక్తులను ఆకట్టుకుంటున్నారు. .తొమ్మిది రోజుల పాటు గణేశ్ ఉత్సవాలు ఎంతో ఉత్సాహంగా సాగనున్నాయి. మరి కొన్ని చోట్ల గణపతులు ఐదు రోజుల పాటు భక్తుల నుండి విశేష పూజలు అందుకుని నిమజ్జనానికి తరలి వెళ్తున్నారు. అలాగే.. వారాసిగూడలో భజరంగ్ ఏవెన్యూ అపార్ట్‌మెంట్‌లో టీమ్ వైయోస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మద్దెర్ల సృజన్‌కుమార్ ,శ్రీకర్ ,సూర్య, వెంకట్‌రాజ్, మద్దెర్ల సాత్విక్, సోను, వంశీ, అజయ్, పృథ్వీ, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

బోయిగూడ ఐడీహెచ్ కాలనీలో 5 స్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంగముత్తు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌ల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాగణపతి మండపంలో గణనాథుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే గణేశ్ , శ్రీనివాస్, గణేశ్, నరేశ్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు. – బన్సీలాల్‌పేట్

వారాసిగూడలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సుంకు రాంచందర్, బోళ్ళ సుమిత్ యాదవ్, రాచకట్ల శైలేందర్, తదితరులు

వారాసిగూడలో భజరంగ్ ఏవెన్యూ అపార్ట్‌మెంట్‌లో అన్నదాన కార్యక్రమం..



వారాసిగూడలో గణపతిని దర్శించుకున్న త్రీస్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు

మెట్టుగూడ డివిజన్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ రాసూరి సునీత , తదితరులు

వారాసిగూడలోని ఐదు రోజుల పూజల అనంతరం గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తున్న భజరంగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు రోహిత్ , ప్రణీత్, లక్కీ, సభ్యులు – సికింద్రాబాద్



మారేడ్‌పల్లిలోని ఐదవ వార్డు, వాసవీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు చేసిన కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ, తదితరులు

నర్సింగ్ ఆఫీసర్లను పర్మినెంట్ చేయాలి

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 11: రాష్ట్ర వ్యాప్తంగా ఏండ్ల తరబడి ఎన్‌హెచ్ఎం పథకంలో భాగంగా ప్రభుత్వ దవాఖానల్లో విధు లు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ నర్సింగ్ ఆఫీసర్లను వెంటనే పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ నర్సింగ్ ఆఫీసర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టల నిశాంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేశ్‌ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో యూనియన్ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ నర్సింగ్ ఆఫీసర్లను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించిన సందర్భంలోనే రూల్ ఆఫ్ రిజర్వేషన్, మెరిట్ ఆధారంగా ఎంపిక చేశారన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను లెక్కచేయకుండా వైద్య సేవలందించి ప్రాణాలను కాపాడారని తెలిపారు. బకాయి ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి సమస్యను వివరిస్తున్న బేగంపేట్ ఓల్డ్ కస్టమ్స్ బస్తీ ముస్లిం పెద్దలు

పెండింగ్ పనులు పూర్తి చేసేలా కృషి

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్ సెప్టెంబర్ 11: బేగంపేట్ ఓల్డ్ కస్టమ్స్ బస్తీలోని ఖబరస్థాన్‌లో మిగిలిన అభివృద్ధి పనులు త్వరలో పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటానని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హామీ ఇచ్చారు. గతంలో ఖబరస్థాన్ ఏర్పాటు చేయాలని స్థానికుల కోరిక మేరకు ఎమ్మెల్యే కృషితో అది అందుబాటులోకి వచ్చింది.. అయితే కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ క్రమంలో పలువురు ముస్లిం ప్రముఖులు బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే తలసానిని కలిసి శాలువాతో సత్కరించి.. మిగిలిన పనులు కూడా పూర్తి అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం ప్రముఖులు మాట్లాడుతూ.. 50 ఏండ్ల నుంచి ఖబరస్థాన్ లేక తమ వారు చనిపోయినప్పుడల్లా అనేక ఇబ్బందులు పడేవారమని, ఖబరస్థాన్ ఏర్పాటు కోసం ఎంతో మంది ప్రజా ప్రతి నిధులు, ప్రభుత్వాలను కోరుతూ వచ్చామని అన్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వంలో అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తమ సమస్యను గుర్తించి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరామన్నారు. దీంతో ఎమ్మెల్యే.. బస్తీని అనుకొని ఉన్న 2 ఎకరాల స్థలం కోసం ప్రభుత్వాన్ని ఒప్పించారని, అభివృద్ధికి ప్రభుత్వం నుంచి రూ. 3 కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. ఈ క్రమంలో మిగిలిన అభి వృద్ధి పనులను కూడా పరిష్కరించాలని బేగంపేట్ ఓల్డ్ కస్టమ్స్ బస్తీ ముస్లిం పెద్దలు బుధవారం ఎమ్మెల్యే తలసానిని కలిశారు. త్వరలోనే మిగతా పనులు చేపట్టేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ కస్టమ్స్ బస్తీ ముస్లిం పెద్దలు సాబేర్ అలీ, ఆరీఫ్, మక్బూల్, అబ్బాస్, వాహిద్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

పెండింగ్ పనులపై డీసీ సుభాశ్‌రావుతో మాట్లాడుతున్న కార్పొరేటర్ రాసూరి సునీతా రమేశ్

అడ్డగుట్ట, సెప్టెంబర్ 11 : అడ్డగుట్ట డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానిక కార్పొరేటర్ రాసూరి సునీత రమేశ్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆమె.. జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుభాష్ రావు, ఈఈ ఆశాలతను వేర్వేరుగా కలిసి కోరారు. ఈ సందర్భంగా డివిజన్‌లో అసంపూర్తిగా ఉన్న పనులపై అధికారులతో చర్చించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. అధికారులు అభివృద్ధి పనుల్లో అలసత్వాన్ని ప్రదర్శించకుండా చూడాలని , పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కోరారు.

మండప నిర్వాహకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

అడ్డగుట్ట, సెప్టెంబర్ 11 : గణేశ్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చిలకలగూడ ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన చిలకలగూడ సీఐ శ్రీనివాసులుతో కలిసి పలు మండపాలను సందర్శించి.. నిర్వాహకులకు పలు సూచనలను చేశారు. అనంతరం చిలకలగూడ మున్సిపల్ మైదానంలో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... గణేశ్ నిమజ్జన ఊరేగింపులో నిర్వాహకుల సహకారం అవసరమని, వారు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. భారీ గణనాథులను తరలించే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. చిలకలగూడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 716 గణపతి విగ్రహాలు కొలువుదీరాయని, 20 ఫీట్ల విగ్రహాలు నాలుగు, 14 ఫీట్ల విగ్రహాలు 60 ఉన్నాయని పేర్కొన్నారు. విగ్రహాల తరలింపు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

చిలకలగూడ మున్సిపల్ మైదానంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్, సీఐ శ్రీనివాసులు

చెత్త తరలింపు తోపుడు బండ్ల పంపిణీ

పారిశుధ్య కార్మికులకు చెత్త తరలింపు తోపుడు బండ్లు పంపిణీ చేసిన నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 11: గ్రేటర్ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుదామని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి పిలుపునిచ్చారు. దీని కోసం ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో సమకూర్చిన చెత్త తరలింపు తోపుడు బండ్లు (వీల్ బారో (ఫ్రేమ్)ను పారిశుధ్య కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పారిశుధ్య కార్మికులకు సహకరించాలని కోరారు. నూతన తోపుడు బండ్ల ద్వారా పారిశుధ్య కార్మికులకు కొంత శ్రమ తగ్గి, చెత్త తరలింపు సులభతరం అవుతుందని అభిప్రాయప డ్డారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుభాష్, శానిటేషన్ డీఈ వెంకటేశ్, ఎస్ఎఫ్‌జే, ఎస్ఎఫ్ఏలు, జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

14న మెగా రక్తదాన శిబిరం



సమావేశంలో మాట్లాడుతున్న వైఎంసీఏ అధ్యక్షుడు జయక్ డేనియల్

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 11 : వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఈ నెల 14న మెగా రక్త దాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. సోమవారం గ్రేటర్ హైదరాబాద్ వైఎంసీఏ అధ్యక్షుడు జయకర్ డేనియల్, కో ఆర్డినేటర్లు జవహర్ కెనెడీ, రెవరెండ్ డాక్టర్ నవీన్ చిట్టాయ్, రెవరెండ్ జాసన్ డేవిడ్ వైఎంసీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. వైఎంసీఏ ఏర్పాటు చేసి 180 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా తలసేమియా, హెచ్ఐవీ, క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్ద ఎత్తున యువత ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమానికి మంత్రులు దామోదర్ రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్ ఖాన్, తదితరులు హాజ రు కానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో వైఎంసీఏ ప్రతినిధులు ఈటర్ పాల్ , కెన్నెత్, కో ఆర్డినేటర్స్ జేమ్స్ జూడ్‌సన్, డేవి డ్‌నోర్ ఫోక్, సుజీవన్ పాల్గొన్నారు.

సివిల్స్ సర్వీసెస్‌పై నేడు అవగాహన సదస్సు

సిటీబ్యూరో, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): సివిల్ సర్వీసెస్‌కు ప్రిపేరయ్యే అభ్యర్థులకు పరీక్ష విధివిధానాలపై అవగాహన కల్పించే దిశగా నమస్తే తెలంగాణ, తెలంగాణటుడే, రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నేడు ఉచిత అవగాహనాసదస్సు నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం 11 నుంచి ఒంటి గంట వరకు గండిపేటలోని సీబీఐటీ కళాశాలలో నిర్వహించనున్న ప్రారంభోత్సవ సదస్సుకు యూపీఎస్‌సీ 2014 అచీవర్, మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై అభ్యర్థులకు ప్రిపరేషన్‌కు సంబంధించి దిశానిర్దేశం చేస్తారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25 కళాశాలల్లో సెమినార్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అభ్యర్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ నిర్వాహకులు అందుబాటులో ఉంటామని అకాడమీ డైరెక్టర్ రమణ ముప్పాల తెలిపారు. కార్యక్రమంలో సీబీఐటీ ప్రిన్సిపాల్ ప్రొ.సీవీ నర్సింహులు, తెలంగాణటుడే ఎడిటర్ కె.శ్రీనివాసరెడ్డి , తదితరులు పాల్గొంటారు.

బీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఖైరతాబాద్, సెప్టెంబర్ 11: బీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని తెలంగాణ బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు దేవళ్ల సమ్మయ్య కోరారు. నూతనంగా బీసీ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జి.నిరంజన్, సభ్యులు బాలలక్ష్మి, టి.సురేందర్‌ను బుధవారం కమిషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమగ్ర కులగణన జరిపించాలని, బీసీ ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాలు, ఈడబ్ల్యూఎస్, వివిధ సంస్థల్లో ఉద్యోగుల పోస్టింగ్‌లో వివక్షత, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత అంశాలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే జనాభా దామాషా ప్రకారం ఉద్యోగ నియామకాలు, పోస్టింగ్‌లో అన్యాయం జరుగకుండా చూడాలని కోరగా, చైర్మన్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. వారి వెంట తెలంగాణ బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సతీశ్ కొట్టె, ఉపాధ్యక్షుడు విజయ్, కార్యదర్శులు వినోద్ కురువ, రవీందర్, చీఫ్ ఇంజినీర్ చక్రపాణి, సూపరిండెంటింగ్ ఇంజినీర్ ఎ.శంకర్, భద్రయ్య తదితరులు ఉన్నారు.

బీసీ కమిషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన నిరంజన్‌ను పలువురు నాయకులు బుధవారం ఖైరతాబాద్‌లోని బీసీ సంఘం కార్యాలయంలో కలిసి సన్మానించి.. శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆదం విజయ్‌కుమార్, నామాలగుండు వీరాంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు బేతాళ నరేశ్‌తో పాటు నాయకులు వివేక్, పవన్, గంగాలం రాము, చింటు, సద్దాం , తదితరులు పాల్గొన్నారు.
– సికింద్రాబాద్, సెప్టెంబర్11



బీసీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన జి.నిరంజన్‌ను బుధవారం కలిసి సత్కరించి అభినందనలు తెలిపిన టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ శివకుమార్ లాల్, ఆకుల రామారావు, రాజశేఖర్ తదితరులు – బన్సీలాల్‌పేట్

పీడీఎస్‌యూ 50 వసంతాల లోగో ఆవిష్కరణ

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 11: ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా విముక్తి పోరాటాల ప్రభావంతో ఉస్మానియా యూనివర్సిటీలో ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్ యూనియన్ (పీడీఎస్‌యూ) పురుడు పోసుకుందని పీడీఎస్‌యూ జాతీయ కన్వీనర్ ఎం. రామకృష్ణ అన్నారు. పీడీఎస్‌యూ ప్రారంభించి 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బుధవారం లోగో, పోస్టర్‌ను ఆవిష్కరించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓయూ కంప్యూటర్ సైన్స్ ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ వెంకటదాస్, రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్‌లతో పాటు అనేకమంది ప్రగతిశీల విద్యార్థులు నూతన సమాజ స్థాపన కోసం తమ ప్రాణాలను తృణప్రాయం గా అర్పించారని గుర్తుచేశారు. వారు అందించిన ఉద్యమాల స్ఫూర్తితో నేటికీ ప్రగతిశీల విద్యార్థులు సమసమాజ స్థాపన కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. అందరికీ అందుబాటులో ఉండే విద్య కొరకు ఏర్పడిన పీడీఎస్‌యూ తమ లక్ష్యానికి అనుగుణంగా రాజీలేని పోరాటాలను నిర్వహిస్తోందని అన్నారు. 50 వసంతాల సందర్భంగా విద్యార్థులను చైతన్యం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు విజయ్ ఖన్నా, సాంబ, ఎండీ రఫీ, కిరణ్‌కుమార్, అప్పారావు, సరళ, తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ 50 వసంతాల లోగో, పోస్టర్ ఆవిష్కరిస్తున్న విద్యార్థి నాయకులు